# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 219
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
మే 30, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## మహమూద్ అలీని పరామర్శించిన సిరికొండ



అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇటీవలే డిశ్చార్జ్ అయిన మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీని శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలీ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. – వరంగల్ వాయిస్, హైదరాబాద్



వివరాలు2లో..

# ఇదేమి వైద్యం ?

- ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో ఇష్టారాజ్యం
- ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డాక్టర్లు
- ఐదు రోజులు ఆపరేషన్ థియేటర్ కే పరిమితం చేసిన వైనం
- ఎంజీఎం తీసుకుపోండంటూ చేతులెత్తేసిన సిబ్బంది
- కేస్ -షీట్ పోయిందంటూ మెలిక
- హాస్పిటల్ ఎదుట బంధువుల ఆందోళన

వరంగల్ నగరంలోని చందా కాంతయ్య మెమోరియల్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో ఇష్టారాజ్యం నెలకొంది. డాక్టర్లు, సిబ్బంది ఎవరికి వారు యమునాతీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కోటి ఆశలతో ఆస్పత్రికి వచ్చే వారికి పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారు. రేపటి తరానికి జీవం పోయాల్సిన వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది శుక్రవారం జరిగిన సంఘటన. నగరంలోని కాశికుంట ప్రాంతానికి చెందిన నజియా భాను నాలుగో కాన్పుకోసం ఐదు రోజుల క్రితం ఆస్పత్రిలో చేరితే ఆమెకు పురుడు పోసి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చినా తల్లిని మాత్రం చావు అంచుల వరకు తీసుకెళ్లారు. తీరా ఆమెను ఎంజీఎం తీసుకుపోవాలంటూ సూచించి చేతులు దులుపుకున్నారు. అయితే కేస్ –షీట్ ఇవ్వాలంటూ బంధువులు కోరడంతో వారు నిరాకరించారు. కేస్ –షీట్ పోయిందంటూ సిబ్బంది చెప్పడంతో ఆగ్రహించిన బంధువులు ఆస్పత్రి ఎదుట బైటాయించి ఆందోళన చేపట్టారు. కేస్ –షీట్ లేకుండా ఎంజీఎంలో ఎలా వైద్యం చేస్తారంటూ మండిపడ్డారు. ఆస్పత్రిలోకి ఎవరినీ వెళ్లకుండా అడ్డుకొన్నారు. దీంతో రంగ ప్రవేశం చేసిన ఇంతేజార్ గంజ్ పోలీసులు బాధిత బంధువులను సముదాయించి నజీయా భానును ఎంజీఎం తరలించారు. – వరంగల్ వాయిస్ ప్రతినిధి



2లో..

## బీజేపీ అని తెలిస్తే..
అపాయింట్‌మెంటే ఇవ్వకపోతును

- కార్పొరేటర్ గండె కల్పనకు అవమానం
- మేయర్ తీరుపై ఆగ్రహం

ప్రజల్లో ధైర్యం నింపేందుకే..

# ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**వరంగల్ వాయిస్, క్రైం :** ప్రజల్లో ధైర్యం నింపేందుకే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శుక్రవారం సీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్ని జెండా ఊపి కవాతు ప్రారంభించారు. హనుమకొండ బస్టాండ్, బ్రాహ్మణ వాడ, అలంకార్ జంక్షన్, చౌరస్తా మీదుగా అశోక జంక్షన్ వరకు ఈ కవాతు కొనసాగింది. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరరేట్ పరిధిలో ఏడు రోజుల పాటు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కవాతు ముఖ్య ఉద్దేశం ఎలాంటి అల్లర్లు, మత ఘర్షణలు తలెత్తినా తక్షణమే స్పందించి స్థానిక పోలీసులకు సహకారం అందిస్తూ ప్రజలకు శాంతి భద్రతలపై భరోసా కల్పించడమే అని వివరించారు. హనుమకొండ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కవాతులో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఆర్ఏఎఫ్ డిప్యూటీ కమాండెంట్ సరస్వతి, హనుమకొండ ఏసీపీ నర్సింరావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్స్ స్పెక్టర్లు సతీష్, రవికుమార్, సత్యనారాయణ రెడ్డితో పాటు ట్రాఫిక్, ఇతర పోలీస్ అధికారులు, సి బ్బం ది పాల్గొన్నారు.



## ఒక్క పదవి..
## 18 మంది దరఖాస్తు

2లో..

- కాంగ్రెస్ లో పదవుల కుస్తీ..
- మండల అధ్యక్ష పదవికి పోటాపోటీ



# ఇదేమి వైద్యం..?

- ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో ఇష్టారాజ్యం
- ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డాక్టర్లు
- ఐదు రోజులు ఆపరేషన్ థియేటర్ కే పరిమితం చేసిన వైనం
- ఎంజీఎం తీసుకుపోండంటూ చేతులెత్తేసిన సిబ్బంది
- కేస్ -షీట్ పోయిందంటూ మెలిక
- హాస్పిటల్ ఎదుట బంధువుల ఆందోళన

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** వరంగల్ నగరంలోని సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యంతో ఒక బాలింత చావు చివరి అంచుల వరకు పోయింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కాశికుంట ప్రాంతానికి చెందిన నజియా భానుకు ముగ్గురు కూతుళ్లు. నాలుగో కానుపుకోసం ఐదు రోజుల క్రితం సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో చేరింది. రెండు రోజుల తర్వాత ఆమె పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆపరేషన్ సమయంలో అమెకు అధిక రక్త స్రావం కావడంతో ఆందోళన చెందిన డాక్టర్లు ఆమె గర్భసంచి తొలగించాలంటూ బంధువులకు సూచించారు. బంధువుల అంగీకారంతో నాలుగైదు గంటలపాటు కష్టపడి గర్భ సంచి కూడా తొలగించినట్లు వెల్లడించారు. రెండు రోజులు గడిచినప్పటికీ రక్త స్రావం ఆగకపోవడంతో పాటు కడుపు ఉబ్బరంగా కనిపించడంతో బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న డాక్టర్లకు వివరించారు.




### ఎంజీఎంకు పోండి..

నజియా భాను ప్రసవించి నాలుగు రోజులు గడుస్తున్నా రక్త స్రావం ఆగకపోవడంతో బంధువులు డాక్టర్లను నిలదీశారు. దీంతో మేం చేసేదంతా చేశాం.. ఇక మేము చేసేదేమీ లేదు.. మీరు ఎంజీఎం తీసుకెళ్లాలంటూ చావు కబుకు చల్లగా చెప్పారు. దీంతో చేసేదేమీ లేక ఎంజీఎం తరలించేందుకు సిద్ధపడ్డారు. అయితే కేఎంసీలో డాక్టర్ల ట్రీట్ మెంట్ కు సంబంధించిన కేస్ –షీట్ ఇవ్వాలంటూ అభ్యర్థించారు.

### బంధువుల ఆందోళన..

ట్రీట్ మెంట్ కు సంబంధించిన కేస్ –షీట్ ఇచ్చేందుకు సీకేఎం డాక్టర్లు నిరాకరించారు. కేస్ –షీట్ లేకుంటే ఎంజీఎంలో వైద్యం ఎలా చేస్తారంటూ ప్రశ్నించినా ఇవేమీ పట్టించుకోకుండా మీరు వెంటనే బాలింతను ఎంజీఎం తరలించాలంటూ సిబ్బంది హుకుం జారీ చేయడంతో ఆగ్రహించిన బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. కేస్ –షీట్ పోయిందంటూ అక్కడి సిబ్బంది చెప్పడం వారి నిర్లక్ష్యానికి కారణమంటూ మండి పడ్డారు. రెండు గంటల పాటు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. దీంతో రంగ ప్రవేశం చేసిన ఇంతెజార్ గంజ్ పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అడ్డుకున్నారు. బంధువులతో చర్చలు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామంటూ హామీ ఇచ్చారు. దీంతో బాలింత బంధువులు శాంతించారు. నజియా భానును ఎంజీఎం తరలించారు.



# ఒక్క పదవి.. 18 మంది దరఖాస్తు

- కాంగ్రెస్ లో పదవుల కుస్తీ..
- మండల అధ్యక్ష పదవికి పోటాపోటీ

**వరంగల్ వాయిస్, దామెర :** ఓవైపు గ్రూపుల గొడవ.. మరోవైపు నిత్యం ఒక వర్గంపై మరొక వర్గం విమర్శలు.. లాంటి ఘటనలతో హనుమకొండ జిల్లా దామెర మండల కాంగ్రెస్ పార్టీలో సందిగ్ధం నెలకొంది. ఒక దశలో ఈ వైఖరి పార్టీ అధిష్టానానికే తలనొప్పిగా మారింది. విభిన్న వర్గాల వారు మండల, గ్రామ కమిటీల అధ్యక్షుల కోసం తీవ్ర స్థాయిలో పోటీలు పడుతున్నారు. ఫలానా పదవి నాకు కావాలంటే.. నాకు కావాలి...! అనే రీతిలో ఎవరికి వారే పోటీపడుతున్నారు. ముఖ్యంగా ఎన్నడూ లేని విధంగా దామెర మండల కాంగ్రెస్ పార్టీలోని వివిధ పదవుల కోసం ఆశావహులంతా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. అధ్యక్ష పీఠం కోసం బీసీలు అత్యధికంగా దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. సుమారు 18 మంది నాయకులు తమకు కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. ఇందులో బీసీలు అత్యధికంగా ఉండగా, ఎస్సీలు కూడా దరఖాస్తు చేసుకున్నారు. కాగా, ఇప్పటివరకు పార్టీ మండల అధ్యక్ష పదవి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకుడు నిర్వర్తించగా, మరోసారి ఆయనకు లేదా.. అదే సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం లభిస్తుందా? లేదా బీసీ, ఎస్సీ వర్గాల్లోని నాయకుల్లో ఎవరికైనా చాన్స్ దక్కుతుందా అనే విషయం రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల జరుగనున్న నేపథ్యంలో క్రియాశీలకంగా వ్యవహరించే నాయకుడికే కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి కట్టబెట్టాలన్న డిమాండ్ కాంగ్రెస్ కార్యకర్తలు, సానుభూతిపరుల నుంచి వస్తోంది. అధికార పార్టీ పదికాలాలపాటు ప్రజల ఆదరాభిమానాలు చూరగొని, ప్రజల్లో మనగడ సాగించాలంటే.. నాయకత్వం సరిగా ఉండాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మండల పరిధిలోని గ్రామాల్లో హస్తం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూనే.. నాయకత్వంతో సమన్వయం.. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడం అత్యంత కీలక మని.. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని.. కాంగ్రెస్ అధిష్టానం సరైన వ్యక్తికి మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కోరుతున్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల నియోజకవర్గ పరిధిలోని పరకాలతోపాటు వివిధ మండలాల్లో విత్తన దుకాణాలను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశానుసారం నకిలీ విత్తనాల నిర్మూలనలో భాగంగా పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పరకాల పోలీసులు, వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. విత్తన షాపుల తనిఖీలలో భాగంగా ఏసీపీ సతీష్ బాబు, సీఐ క్రాంతికుమార్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పాల్గొని తనిఖీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరకాల పట్టణంతోపాటు పరిసర గ్రామాల ఎరువుల దుకాణ యజమానులు, విత్తన డీలర్లు ఎలాంటి నకిలీ విత్తనాలు, గడువు దాటిన విత్తనాలని అమ్మితే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల దుకాణం షాపు ఆవరణలో స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి రైతులకు సమాచారం తెలిసే విధంగా విత్తనాల రేట్లు స్టాకును పొందుపరచాలన్నారు. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించిన, అధిక ధరలకు విత్తనాలు అమ్మిన వారిపైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బీజేపీ అని తెలిస్తే.. అపాయింట్‌మేంటే ఇవ్వకపోతును

- కార్పొరేటర్ గందె కల్పనకు అవమానం
- మేయర్ తీరుపై ఆగ్రహం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురైనా ముందుండు పరిష్కరించేందుకు మార్గం చూపించాల్సిన మేయర్ తన బాధ్యతలను విస్మరించి ఒక కార్పొరేటర్ కు అవమానం కలిగించేలా వ్యవహరించడంపై బీజేపీ నాయకులు మండిపడుతున్నారు. హంటర్ రోడ్ లోని సాయి నగర్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, బృందావన్ కాలనీ, భద్రకాళి కాలనీ, సంతోషిమాత కాలనీలు ప్రతి ఏడు ముంపుకు గురవుతున్నాయని, ఈ ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరించాలంటూ 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పనా నవీన్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్ లో మేయర్ గుండు సుధారాణిని కలిసి వినతి పత్రం అందజేశారు. వర్షాలు కురుస్తున్నందున ముంపు ప్రాంతాల్లోని సమస్యలపై వివరాలను తెలుపుతున్న సందర్భంలో బీజేపీ వారికి ముంపు ప్రాంతాలతో ఏమీ సంబంధం అంటూ ఒంటి కాలితో లేచినట్లు వారు ఆరోపించారు. అసలు బీజేపీ వారని తెలిస్తే అపాయింట్ మెంటే ఇవ్వక పోతును అంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వెల్లడించారు. సమస్యలపై గందె నవీన్ మాట్లాడుతుండగా కార్పొరేటర్ ఉండగా నీవెందుకు మాట్లాడుతున్నావంటూ ప్రశ్నించినట్లు తెలిపారు. సామాన్య పౌరుడిగా అడుగుతున్నానని వివరించినప్పటికీ మేయర్ వారిని ఏమాత్రం ఖాతరు చేయనట్లు వ్యవహరించారన్నారు. ఒక బీజేపీ కార్పొరేటర్ పరిస్థితే ఇలా ఉండే సామాన్యుడి పరిస్థితి ఏంటి అంటూ ప్రశ్నిస్తున్నారు. మేయర్ తీరు పట్ల బీజేపీ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా స్వామ్యంలో మేయర్ ను కలిసే హక్కు కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువైందన్నారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. అంతకు ముందే ముంపు సమస్యలు పరిష్కరించాలంటూ అడిషనల్ కమిషనర్ కి వారు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునరెడ్డి, కోశాధికారి కూచన క్రాంతి, ప్రచార కార్యదర్శి బైరి శ్యామ్, రజక సెల్ కన్వీనర్ కొత్తపల్లి రాజేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు, గోల రాజు, 28వ డివిజన్ స్థానికులు సిద్ధి రాములు, డప్పాగర్ శ్రీనివాస్, నంగునూరు సంజీవ్, ఎర్ర శ్రీధర్, బండి విజయకుమార్, రంగు మధు, శ్రీధర్ అర్ర తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

**వరంగల్ వాయిస్, లింగాల గణపురం :** జనగాం జిల్లా లింగాల గణపురం మండలంలోని పలు ఎరువుల, విత్తనాల దుకాణాలను ఏసీపి ఘనపూర్ భీమ్ శర్మ, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై శ్రవణ్, మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విత్తనాల కొనుగోలులో రైతులు, దుకాణదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రసీదును, విత్తన సంచిని పంట కాలం పూర్తయ్యే వరకు రైతులు భద్రపరచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు గమనిస్తే, ఎట్టి పరిస్థితులను అటువంటి వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదని వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసు వారికి సమాచారం అందించాలని తెలియజేశారు. BG-3 కాటన్ కి భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేదని ఎవరైనా గ్రామాలలో అమ్మినట్టు తెలిసినట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. Genetic



engineering Approval committee (GEAC) అనుమతి లేని, ఈ HT పత్తి పెద్ద ఎత్తున వాడటం వలన వాతావరణ కాలుష్యం పెరిగి, జీవవైవిద్యం ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్క డీలరు విత్తన నియంత్రణ చట్టం, 1983 ప్రకారం బిల్ బుక్, స్టాక్ రిజిస్టర్ ఏర్పరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, లింగాల ఘనపూర్ మండలం, రైతులు, పోలీసులు ఉన్నారు.

# పది సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



**వరంగల్ వాయిస్, ములుగు:** పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖలు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తెలిపారు. శుక్రవారం పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలన్నారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి జూన్ 13 వరకు ఉదయం 9-30 నుంచి మధ్యాహ్నం 12-30 వరకు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 74మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని, పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపిందాలని తెలిపారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డీఈఓ పాణి, డీఎంహెచ్ గోపాల్ రావు , ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్న, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి అప్పని జయదేవ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా జల బిందెల ఉత్సవం

**వరంగల్ వాయిస్, లింగాల గణపురం :** మండలంలోని నేలపోగుల గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి పండుగ సందర్భంగా నేడు ఆలయంలో జరిగిన జలబిందెల కార్యక్రమంలో గౌడ కులస్తుల ఆహ్వానం మేరకు లింగాల గణపురం మాజీ జడ్పీటీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుడి వంశీధర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌడ కులస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులతో కుల బాంధవులంతా ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో ఉండాలని భవిష్యత్తులో మంచి జీవితాన్ని పొందాలని అన్ని రాకాలుగా అభివృద్ధి చెందాలని అన్నారు. వారితో పాటుగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్, జీడికల్ దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తి, రాష్ట్ర నాయకులు కీసర దిలీప్ రెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు లోకుట్ల ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీలం మోహన్, గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు గైని ప్రవీణ్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ దూసరి గణపతి, గౌడ కుల పెద్దలు, జిల్లా నాయకులు దామెర నాగరాజు, బత్తిని అశోక్ కుమార్ గౌడ్, కాటం కుమార స్వామి, బోట్ల భాస్కర్, తాటిపాముల రమేష్, బుషిగంపల ఆంజనేయులు, పిట్టల రాజు, శ్రీ దేవరాయ రాజు, రాగల శ్రీహరి, గండి సుఖేష్, ప్యాట యాకయ్య తదితరులు ఉన్నారు.



# గొడిశాల అరవింద్ గౌడ్‌కు ఘన నివాళి

**వరంగల్ వాయిస్, పరకాల:** బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో యువజన నాయకుడు, అమరవీరుడు గొడిశాల అరవింద్ గౌడ్ 26వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల సంస్కరణ పరకాల అధ్యక్షుడు దేవునూరి మేఘనాథ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆర్పీ జయంతి లాల్, బీజేపీ నాయకులు చందుపట్ల రాజేందర్ రెడ్డి, డిమార్త రాజభద్రయ్య, దార్నా నారాయణ దాసు, కుక్కల విజయ్, సంఘు పురుషోత్తం, మిడిదొడ్డి నరేష్, నాగెల్లి రంజిత్, పావుశెట్టి శ్రీనివాస్, గండ్ర శ్రీనివాస్ రెడ్డి, కానుగుల గోపీనాథ్, వనం రాజు, ఆర్పీ సంగీత, సయ్యద్ గలిఫ్, వెనిశెట్టి రాజేష్, పాలకుర్తి ప్రతాప్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవునూరి మేఘనాథ్ మాట్లాడుతూ "రాడికల్, నక్సలైట్ గూండాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ తమ ఉనికి కోసం విధ్వంసక కార్యకలాపాలు సాగిస్తున్న రోజుల్లో, జాతీయవాద సిద్ధాంతాల కోసం 'భారత్ మాతాకీ జై' నినాదంతో పరకాల గడ్డపై బీజేపీ జెండా రెపరెపలాడించేందుకు పాటుపడ్డ గొడిశాల అరవింద్ గౌడ్ నిజమైన వీరుడు. 1999 మే 30 ఆదివారం ఉదయం, హుజురాబాద్ రోడ్డులో ఉన్న తన షాప్ వద్ద నక్సలైట్లు అత్యంత దారుణంగా ఆయనను



హత్య చేశారు. తమ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఉండే వారిని వర్గ శత్రువులుగా భావించే నక్సలైట్లు తుపాకులనే తమ రాజ్యాధికారం సాధనంగా భావిస్తూ వేలాది మంది సాధారణ పౌరులు, జవానులు, గిరిజనులు, దళితులను హతమార్చారు. ఇటీవల కాలంలో ఈ నక్సలైట్లు విదేశీ తీవ్రవాద సంస్థలతో సంబంధాలు ఏర్పరచుకుంటూ దేశద్రోహ మార్గంలోకి మళ్లారు. అటువంటి పరిస్థితుల్లో 'ఆపరేషన్ కగార్' వంటి చర్యలు చేపడుతున్న భద్రతా బలగాలను విమర్శించే మేధావుల ముసుగు వెనుక ఉన్న అర్బన్ నక్సలైట్లను ప్రజలు గమనించాలి. ప్రజాస్వామ్యాన్ని అంగీకరించని తుపాకీ గుంపులకు మద్దతు ఇవ్వడం సరికాదు. ఒక్క వీరుడు చనిపోతే వేలాది వీరులు పుట్టుకొస్తారు. గొడిశాల అరవింద్ గౌడ్ త్యాగం వలన పరకాల ప్రాంతంలో జాతీయవాద బీజాలు మొదలయ్యాయి. బీజేపీ సిద్ధాంతం ఇక్కడ పెరిగిందే తప్ప తగ్గలేదు," అని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం జీఎంఆర్ గార్డెన్స్ లో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి పీఆర్ఓ ఓనగొని విక్రమ్ గౌడ్ -ప్రియాంకల వివాహపు విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే , విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తౌటం ఝాన్సీరాణి-రవీందర్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లా భారతీయ జనతా కిసాన్ మోర్చా నేత సోమిడి వెంకటరెడ్డి ఆధ్వర్యంలోప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించిన సందర్భంగా ఆర్టీసీ చౌరస్తా వద్ద శుక్రవారం ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ పాల్గొని మాట్లాడారు. రైతుల పక్షపాతి, ఆపద్బాంధవుడు నరేంద్ర మోడీ అన్నారు. ఎంఎస్పీ రేట్లను పెంచి ప్రతి సంవత్సరం క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపి రైతులకు మేలు చేస్తున్నారన్నారు. రైతులకు రూ.500 బోనస్ ఇస్తానని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కిసాన్ సమాన్ నిధి ద్వారా రైతులను నరేంద్ర మోడీ ఆదుకుంటున్నాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్, డాక్టర్ కల్నల్ భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, పట్టణ అధ్యక్షుడు అనిల్ గౌడ్, పెద్దోజు జగదీష్, రాష్ట్ర నాయకులు దేవరాయలు ఎల్లయ్య, కత్తుల లక్ష్మి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మహిపాల్, కిసాన్ మోరచ్చ నాయకులు చంద్రియ్య, భాగాల నవీన్ రెడ్డి, ఉడుగుల మహేష్, శరత్, తోకల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక్క వరంగా మారిందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. నేడు హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట టౌన్ 2వ వార్డుకు చెందిన వడ్లకొండ సాయి చరణ్ లివర్ సమస్ తో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి రూ.45 లక్షల ఖర్చు చేసిన కూడ మరణించగా ఆ సమాచారం తెలియగానే ఎమ్మెల్యే నాగరాజు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో మొదటి సారిగా గొప్ప ఆలోచనతో ఏకంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.6లక్షల రూపాయల మంజూరు చేశారు. దీంతో నేడు ఆ చెక్కును లబ్ధిదారుడికి ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే నాగరాజులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, కిషోర్, టౌన్ మాజీ కౌన్సిలర్లు సమ్మెట్ట సుధీర్, మంచాల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

## ముక్తేశ్వర ఆలయంలో మృత్యుంజయ హోమం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం లో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీధర్ బాబు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో పండితుల ఆధ్వర్యంలో మహా మృత్యుంజయ హోమం ఘనంగా నిర్వహించారు. హోమం అనంతరం శ్రీధర్ బాబు, వారి కుటుంబ సభ్యుల పేర్లపై ప్రత్యేక అభిషేక సేవలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, సీనియర్ నాయకులు షేకిల్, అమృతం సారయ్య, లేతకరి రవి, ఇనుముల సడువలి, మండల కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల సంతోష్, శివరామకృష్ణ, యూత్ నాయకులు తునూరి సంతోష్, పనేం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### కమలాపూర్‌లో..



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండల కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపు చరణ్ పటేల్, బాలసాని రమేష్ గౌడ్, పోడేటి భిక్షపతి, కొండపాక మనీష్, మార్కెట్ డైరెక్టర్ మిల్కూరు శ్రీనివాస్, మాట్ల రవీందర్, పెరుమాండ్ల పరుశరాములు, విష్ణు దాసు వంశీధర్ రావు, పైసా శరత్, ఆడెపు శ్రీకాంత్, దర్మల శ్రీకాంత్, గూడెపు మొగిలయ్య, డాక్టర్ యుగంధర్, డాక్టర్ రాజు, ఆన్ కార్ అశోక్, మస్న చంద్రశేఖర్, మాట్ల రాజేష్, వైనాల వంశీ, తదితరులు పాల్గొని రాష్ట్ర మంత్రిగా తన మేధస్సును ఉపయోగించి అపారమైన సేవ చేస్తున్న శ్రీధర్ బాబు ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

### మల్హర్ మండలం కొయ్యూరులో..



**వరంగల్ వాయిస్, మల్హర్ :** రాష్ట్ర ఐటీ ,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మ దిన వేడుకలు శుక్రవారం మండలంలోని కొయ్యూరులో ఘనంగా జరిగాయి.కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజి రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ సవేందర్ ఆధ్వర్యంలో కొయ్యూరు సెంటర్ లో కేక్ కట్ చేసి శ్రీధర్ బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండ రాజమ్మ, కలిమొద్దీన్, కొండూరి మమత, మహేందర్, గడ్డం ప్రేమ్ కుమార్, తెప్పల రజిత, మల్లారెడ్డి, తిరుపతి, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, రాములు, సత్తి రెడ్డి, మధుకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రజాకార్, పుష్ప-2 సినిమాలకు అవార్డులను తిరస్కరించాలి

## ● సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రజాకార్ సినిమాకు, పుష్ప-2 సినిమాలో స్మగ్లర్ పాత్ర పోషించిన అల్లు అర్జున్ కు ఇచ్చిన గద్దర్ అవార్డులను తిరస్కరించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం ముగింపు సమావేశంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను అవమానపరుస్తూ తీసిన రజాకార్ సినిమాకు ఉత్తమ చారిత్రక వారసత్వ సినిమా అవార్డు ఇవ్వడం సిగ్గు చేటైన చర్య అన్నారు. నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిందని, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, జమీందారులకు, జాగిర్దార్లకు వ్యతిరేకంగా భూమి పంచాలని, వెట్టిచాకిరి నుంచి విముక్తి కావాలని నినాదంతో, బాంచన్ కాల్మొక్త అనే బానిస బతుకులు పోవాలని సాగిన పోరాటాన్ని హిందువులకు, ముస్లింలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంగా వక్రీకరిస్తూ తీసిన రజాకార్ సినిమాకి ఉత్తమ చారిత్రక వారసత్వ సినిమా అవార్డు రావడం సిగ్గుచేటు అని అన్నారు. ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, 10 లక్షల ఎకరాల భూములను పంచిపెట్టిన చరిత్ర ఎర్రజెండా పార్టీకి దక్కిందన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ పటేల్ సైన్యాలతో గ్రామాలపై పడి ప్రజలపై దాడి చేసి చంపించారని, నేడు అదే తీరుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ తీసిన సినిమాలకు ఉత్తమ సినిమా అవార్డులు ఇవ్వడం అమరవీరులను అవమానపరచడమే అన్నారు. అలాగే సమాజంలో విష సంస్కృతిని పెంచి పోషించే విధంగా ఎర్ర చందనం స్మగ్లర్ పాత్రలో నటించిన అల్లు అర్జున్ కు ఉత్తమ నటుడి అవార్డు ఇవ్వడం సరికాదని, ఇలాంటి పాత్రలకు గద్దర్ పేరుతో అవార్డు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నదని ప్రశ్నించారు. అలాగే మూఢ నమ్మకాలను అశాస్త్రీయ భావజాలాన్ని పెంపొందిస్తూ వచ్చిన కల్కి సినిమాకి కూడా ఉత్తమ సినిమా అవార్డు రావడం భారత సమాజాన్ని మూఢ విశ్వాసాలవైపు తీసుకెళ్లడమేనని అన్నారు. ఆర్ఎస్ఎస్ కు వంత పాడే సినిమాలకి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు ఇవ్వడం ఏంటని విమర్శించారు.ఇలాంటి సినిమాలకు అవార్డుల ప్రకటన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదాలక్ష్మి, ఎన్.అశోక్ స్టాలిన్,డాక్టర్ మార్క శంకర్ నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, కార్యవర్గ సభ్యులు మంచాల రమాదేవి, కర్రె లక్ష్మణ్, మునిగాల భిక్షపతి, బాషబోయిన సంతోష్, జక్కు రాజు గౌడ్, బత్తిని సదానందం, కొట్టెపాక రవి, నకీర్త ఓదెలు, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, వేల్పుల సారంగపాణి, రాజ్ కుమార్, కామెర వెంకట రమణ, యేషబోయిన శ్రీనివాస్, దుప్పటి సాంబయ్య పాల్గొన్నారు.

# డీసీపీ జనార్ధన్ సేవలు స్ఫూర్తిదాయకం

## వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** క్రైమ్స్ డీసీపీ జనార్ధన్ సేవలు నేటి తరం పోలీస్ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. రేపు డీసీపీగా పదవీ విరమణ చేస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీ బి.జనార్ధన్ వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎస్ఐగా పోలీస్ శాఖలో చేరి నేడు డీసీపీ హోదాలో పదవీ విరమణ చేస్తూ, ఎన్నో విభాగాల్లో పనిచేసి క్లిష్టమైన కేసులను పరిష్కరించిన జనార్ధన్ ను నేటి తరం పోలీసులు ఆదర్గాశం తీసుకోవాలన్నారు.

# తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల-ఉపాధ్యాయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ప్రాముఖ్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాక రమేష్ బాబు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోవడానికి యువజన సంస్థలు బాధ్యత వహించాలని కోరారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి డిజిటల్ విద్యను అమలు చేస్తుంది.ఈ పద్ధతి విద్యార్థులు విషయాలను మరింత సులభంగా నేర్చుకోవడానికి వీలు కల్పిస్తుందన్నారు. సమావేశంలో కె శ్రీధర్, బైరి తిరుపతి, ఐత రమేష్, శాంతికిరణ్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జూన్ 1న గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

## ● గోపా జిల్లా గౌరవ అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గౌడ కుటుంబంలో పుట్టిన నిరుపేద విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదివేందుకు గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) కృషి చేస్తుందని, అందులో భాగంగానే జూన్ 1న గోపా హనుమకొండ, వరంగల్ జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభా పురస్కార్ అవార్డులను ఇవ్వనున్నట్లు గోపా హనుమకొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు, గౌడ ప్రతిభా పురస్కారాల ప్రోగ్రాం కన్వీనర్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంతో ఆశయంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలనే తపన ఉండి, కడు పేదరికంలో చదవలేని స్థితిలో ఉన్న విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలనే సంకల్పంతో గత 15 సంవత్సరాల నుంచి గోపా ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న గౌడ విద్యార్థినీ, విద్యార్థులను 10వ తరగతిలో 600 మార్కులకు గాను 550 మార్కులపైన ఇంటర్మీడియట్ లో 1000 మార్కులకు గాను 950 మార్కుల పైన వచ్చిన విద్యార్థులను గుర్తించి, వారిని పై చదువులకు పోవడానికి అన్ని రకాలుగా ప్రోత్సహించడానికి గౌడ విద్యార్థుల ప్రతిభా పురస్కార్ అవార్డులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే జూన్ 1న ఉదయం 10 గంటలకు హనుమకొండలోని హంటర్ రోడ్డులో గల గౌడ హాస్టల్ భవనంలో గౌడ ప్రతిభ పురస్కార్ అవార్డులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, గోపా రాష్ట్ర, వరంగల్ ఉమ్మడి జిల్లా బాధ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు. కాబట్టి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గౌడ విద్యార్థినీ, విద్యార్థులు, గౌడ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.



# విద్యా కుసుమాలకు గౌడ ప్రతిభ పురస్కార అవార్డ్స్



**వరంగల్ వాయిస్, సంగెం :** గౌడ ప్రతిభ పురస్కార అవార్డ్స్ సంఘం మండలం గౌడ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పదో తరగతి, ఇంటర్మీడియట్ గౌడ జాతి విద్య కుసుమాలు ఇంటర్మీడియట్ అత్యధిక మార్కులు సాధించిన ఆగపాటి అభిరామ్, మార్కులు 990 సంగెం, దోమ్మటి, రాహుల్, 973 మార్కులు, షాపూర్, కత్తి రోహిత్ మార్కులు, 952 రామచంద్రపురం, సమ్మెట సాయిష 967, పదో తరగతి విద్యార్థులు జక్క విశ్వకేషన్, మార్కులు 561 లోహిత దోమ్మడి సిద్దు 660 షాపూర్, మెరుగు హర్షిత్ మార్కులు 554 నల్లబెల్లి, కోతి నిహారిక మార్కులు 553 సంగెం, నాలం రోహిత్ మార్కులు 547 కాట్రపల్లి అత్యధిక మార్కులు సాధించిన గౌడ విద్యా కుసుమాలను షీల్డ్ అందజేసి శాలువతో వారిని వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. గౌడ జాతి అభ్యున్నతికై తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చదువు, సంస్కారం నేర్పించి ఈ సమాజానికి మంచి పౌరులుగా తయారు చేసి, పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని విశ్రాంత ఉపాధ్యాయుడు, గోపా జిల్లా కమీటీ ప్రతినిధి గునిగంటి సాంబయ్య గౌడ్ అన్నారు. గోపా జిల్లా ఉపాధ్యక్షులు గుళ్లపల్లి ఉమెందర్ గౌడ్ మాట్లాడుతూ విద్య తోనే బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకొని , భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశం మీ చేతుల్లోనే ఉందని, ఇందుకు కేవలం విద్య ద్వారానే సమాజంలో గౌరవాన్ని, తెచ్చిపెడుతుందన్నారు. భవిష్యత్తులో మండల గౌడ విద్యార్థుల కు ప్రతిభ అవార్డ్స్ తో పాటు నగదు ప్రోత్సహం కూడా ఉంటుందని వారు తెలిపారు. సత్కారానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కక్కెర్ల శరత్ బాబు, ఆగపాటి రాజు, పులి రాజశేఖర్, కోడూరి వెంకట్, గోడిశాల జీవన్ గౌడ్, చెరుకు యాదగిరి, కత్తి రమేష్, మచ్చ వెంకన్న, గుల్లపల్లి శ్రీనివాస్, కోతి సతీష్, తదిరులు పాల్గొన్నారు.

# అడిషనల్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రాయల ప్రభాకర్ రావు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగం అదనపు డీసీపీగా రాయల ప్రభాకర్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు.ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీగా పనిచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీపై వచ్చిన ప్రభాకర్ రావు గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఏసీపీగా పనిచేయడంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లో వివిధ హోదాల్లో సమర్ధవంతంగా పనిచేశారు.

# లైసెన్సు కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనాలి



**వరంగల్ వాయిస్, దామెర :** రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి రాకేష్ తెలిపారు. శుక్రవారం మండలంలోని విత్తనాల దుకాణాలను పరిశీలించారు. ధరల పట్టిక విత్తనాల తయారీ తేదీ గడువు ఇతర రికార్డులను పరిశీలించారు. రైతులు విత్తనాలను ఎరువులను పురుగుమందులను కొనుగోలు చేసినప్పుడు రసీదులను తీసుకోవాలని సూచించారు. విత్తనాల రసీదులను పంట కాలం పూర్తయ్యే వరకు వాటిని భద్రపరచుకోవడం మంచిదని తెలిపారు. ముఖ్యంగా రైతులు గడువు తేదీలను గమనించి కొనుగోలు చేయాలని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలని నకిలీ విత్తనాలను అమ్మినచో వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# వివేకానంద కాలనీలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ:** వరంగల్ నగరంలోని కాశిబుగ్గ 19వ డివిజన్‌లో కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో స్మార్ట్ వాటర్ డ్రెయిన్ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరైంది. ఈ పనులకు మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వర్షాకాలంలో మురుగు నీరు ఇండ్లలోకి ప్రవేశించకుండా నివారించేందుకు డ్రెయిన్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అలాగే వివేకానంద కాలనీలో ఇండ్లపైన ఉన్న 11 కేవీ హైటెన్షన్ వైర్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లకు అప్లికేషన్ చేసుకున్న వారి కోసం త్వరలో ప్రోసీడింగ్ కాపీలు అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాసం సెలెక్షన్స్ కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, మేయర్ గుండు సుధారాణి, 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్, 19వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్, అంబి సాంబరాజు, గడ్డమీది రాజేష్, వేముల నాగరాజు, జంగాలపల్లి రాజు, బిట్టు శేషు, మాదినేని మల్లేశం, పద్మ గంగాధర్, దేవర ప్రసాద్, ఓని నారాయణ, తోట వేణు, కత్తెర శాల వేణు, ఎండి నదీమ్, పల్లకొండ రాజమణి, పల్లకొండ కల్పన, ఓని రజిత, మాదగాని సరోజన, తిరుపతి పద్మ, పల్లకొండ యాదమ్మ, కంప యాదమ్మ, మున్సిపల్ అధికారులు ఇంచార్జ్ ఎస్ఈ శ్రీనివాస్, డిప్యూటీ డీఈ రంగారావు, ఏఈ విజయలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ పుల్ల రాజు, పోలీస్ సిబ్బంది, వివేకానంద కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## 41వ డివిజన్ లో..

బల్దియా పరిధిలోని 41వ డివిజన్‌లో ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్‌డీఎఫ్) ద్వారా రూ.34 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్, డ్రెయిన్ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమెతో పాటు నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కార్పొరేటర్లు, బల్దియా ఇంజినీరింగ్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ఈ వారం లోపే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించాలని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. సమయం లేదు కాబట్టి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే ఇండ్లను ప్రారంభించాలని ఆదేశించారు. ఎటువంటి అక్రమాలకు పాల్పడిన సహించబోమని హెచ్చరించారు. ఇందిరమ్మ గృహ నిర్మాణానికి అవసరంమైన ఈసుక అందించేందుకు అధికారులు చచర్యలు తీసుకోవాలని, కేవలం రూ.3000 ట్రిప్ కు తీసుకోవాలని, డంపులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ ఇమ్మానాయుల్, ఎంపీడీఓ శ్రీనివాస్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ వెకటేశ్వర్లు, మండల కార్డినేటర్ కాలం రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జగదీష్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలను విమర్శిస్తే తరిమికొడతాం

- సోషల్ మీడియాతోనే రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్
- మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ నేత గుడి వంశీధర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి:** తెలంగాణ రాష్ట్రంలోని స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మాజీ ఉపముఖ్యమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి సుమారు రూ.800 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తుండడం దురదృష్టకరం అని కాంగ్రెస్ పార్టీ నేతలు మండిపడ్డారు. శుక్రవారం లింగాల గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుడి వంశీధర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్ గుప్త మాట్లాడారు. వారు మాట్లాడుతూ, జీడికల్ దేవస్థానం అభివృద్ధితో పాటు ఆ గ్రామానికి రూ.8కోట్ల వ్యయంతో రోడ్డు పనులు జరుగుతున్నాయని, ఇదే కాకుండా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అయితే ఈ అభివృద్ధి కార్యక్రమాలపై అసహనం చూపుతూ మాజీ ఎమ్మెల్యే అనుచరులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తుండటం బాధాకరమన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారం కొనసాగితే ప్రజలే వారిని తిప్పికొడతారని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తమ కుటుంబంపై జరుగుతున్న అపప్రచారంపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, తక్కువ సమయంలోనే వారిని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేస్తామని గుడి వంశీధర్ రెడ్డి తెలిపారు. “మా కుటుంబం ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే నేను అమెరికాలోని నా ఉన్నత ఉద్యోగాన్ని వదిలి, మా అమ్మమ్మ గ్రామమైన లింగాల గణపురానికి వచ్చి జడ్పీటీసీగా పోటీ చేశాను. ప్రజలు నన్ను గెలిపించారని, ఈ భూమికి, ప్రజలకు నా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది” అని ఆయన చెప్పారు. తదుపరి మాట్లాడుతూ “నేను స్థాపించిన సాఫ్ట్‌వేర్ కంపెనీ ద్వారా ఈ ప్రాంత యువతకు ఉపాధి కల్పిస్తున్నా. అయినప్పటికీ కొంతమంది మా కుటుంబంపై విషప్రచారం చేస్తున్నారు. ధైర్యం ఉంటే నన్ను ఎదుర్కొండి. నా సత్తా ఏంటో చూపిస్తా” అని గుడి వంశీధర్ రెడ్డి ఘాటుగా హెచ్చరించారు.

## ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ

**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2) నాటికి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు పలు హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో పీసీసీ అధ్యక్షుడిగా, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పక్షంలో ఉద్యమకారులకు 250గజాల స్థలం, ప్రతి నెలా రూ.25,000 పెన్షన్, రూ.10,000 కోట్లతో ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశారు. అయితే, అధికారంలోకి వచ్చి సుమారు సంవత్సరం గడిచినా, ఆ హామీలను అమలు చేయడంలో ఎటువంటి పురోగతి లేకపోవడం బాధాకరమని ఉద్యమకారులు పేర్కొన్నారు. ఉద్యమకారుల జీవితాలను గుర్తించకుండా, వారి సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. జూన్ 2 వరకు స్పష్టమైన హామీతో అధికారిక ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఎండీ.బాబు మియా (చిరు), మండల ప్రధాన కార్యదర్శి దుంక దువ్వ రాజయ్య, అంకతి రవి, లక్కర్స్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బీజేపీ నేత చందుపట్ల సత్యపాల్ రెడ్డి



**వరంగల్ వాయిస్, టేకుమట్ల :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండల కేంద్రంలో సాద లావణ్య సుదర్శన్ కూతురు మనస్విని సారీ ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, వారి వెంట మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు నాయకులు బట్టల మొగిలి సమ్మయ్య వెంకటేష్ మహేంద్ర రమేష్ హరీష్ ప్రణీత్ తదితరులున్నారు.

## చలో వరంగల్‌ను విజయవంతం చేయండి



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండలంలోని నీరుకుల్లా గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆత్మకూరు మండల ఇంచార్జి జిల్లెల్ల మురళి మాదిగ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా భారత దేశ అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీ అవార్డును అందుకొని రేపు వరంగల్ జిల్లాకు వస్తున్నాడు. మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడం కోసం అధిక సంఖ్యలో రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు



**వరంగల్ వాయిస్, దామెర:** హనుమకొండ జిల్లాలోని దామెర మండలం పులుకుర్తి గ్రామంలో ఓంటేరు చిరంజీవి కూతురు సారీ ఫంక్షన్ కు బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పెంచాల రాజేందర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పంపించిన కానుకను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ రజిత రఘు, పులుకుర్తి ఏఎంసీ మాజీ ఛైర్మన్ దురిశెట్టి రమేష్, సంతోష స్వామి, నాగరాజు, మధు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

◆ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. పరకాల నియోజకవర్గానికి చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ఐడీ కార్డులు, ఇన్సూరెన్స్ కాపీలు, డైరీలను శుక్రవారం ఆయన హనుమకొండ భవానినగర్ లోని తన నివాసంలో పంపిణీ చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య ఈ కార్యక్రమంలో ఆయనతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో సోషల్ మీడియా వారియర్స్ కీలక పాత్ర పోషించారని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారంతో పాటు ప్రతిపక్షాల ఆరోపణలకు సమర్థంగా, సమయానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజంలో పార్టీ విధానాలను స్పష్టంగా చాటిచెప్పే విధంగా సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి వారధిలా వ్యవహరించి, ప్రతి విమర్శకు సమాధానం ఇవ్వడంతో పాటు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచేలా ప్రచారానికి నడుం కట్టాలన్నారు. "మీరు అందరూ కలిసికట్టుగా పనిచేస్తున్నద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ ప్రచారాలు ప్రజల్లోకి సమర్థంగా వెళ్లుతున్నాయి," అని రేవూరి అభినందించారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నేహాల్, పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** స్థానిక శాసనసభ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి పూనుకునే సంకల్పంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాలకుర్తి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్‌ను మంజూరు చేయడం గర్వకారణంగా, ప్రగతికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి, హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ విద్యా సదుపాయం స్థానిక విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అదనంగా, వారు సీఎంకు ఈ నిర్ణయం ద్వారా పాలకుర్తి ప్రాంతానికి వచ్చే విద్యా ప్రగతిని వివరించి, త్వరలోనే నిర్మాణ కార్యక్రమాలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మద్దతు తెలిపిన ఎమ్మెల్యే, ఇంచార్జిలకు స్థానికులు అభినందనలు తెలియజేశారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి



**వరంగల్ వాయిస్, రేగొండ:** రానున్న ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం రేగొండ మండల రైతు వేదిక భవనంలో స్థానిక పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేగొండ ఎస్ఐ ఎన్.సందీప్ కుమార్ మాట్లాడుతూ విత్తన డీలర్లు తమ స్టాక్ వివరాలు, ధరల పట్టికను ప్రతిరోజూ నోట్ లో నమోదు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. నకిలీ విత్తనాల విక్రయం జరిపిన డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాక, అవసరమైతే పీడీ యాక్ట్ కూడా వర్తింపజేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి తో కలిసి రేగొండలోని విత్తన, ఎరువుల మరియు పురుగుమందుల దుకాణాలలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు పీసీలు, ఇన్వాయిసులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్కులు పరిశీలించారు. బిజీ 2 పత్తి విత్తన ధర రూ.901 గా నిర్ణయించబడినదని, గరిష్ఠ చిల్లర ధర కంటే ఎక్కువకు అమ్మినట్లయితే సంబంధిత డీలర్లపై విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుని షాపును సీజ్ చేస్తామని వాసుదేవ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ బృందం, మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్లకొండ మల్లికార్జున్ గౌడ్, ఆగ్రో సెంటర్ యజమాని సురేందర్, ఫర్టిలైజర్ దుకాణ యజమానులు సంగ నాగరాజు, దేవేందర్, రాజు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు.. రైతులకు వరం

◆ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**వరంగల్ వాయిస్, వరంగల్:** ఆయిల్ పాం సాగును విస్తరించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన దృష్టి సారించిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆయిల్ పాం రైతులకు పూర్తి మద్దతుగా ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం హుస్నాబాద్ సమీపంలోని పోతారాం (ఎస్) గ్రామంలో ఉన్న శుభం గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆయిల్ పాం పంటపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఆయిల్ పాం సాగుకు భారీ స్థాయిలో ప్రోత్సాహం ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలంటే ఆయిల్ పాం సాగు వైపు అడుగులు వేయాలని సూచించారు. ఆయిల్ ఫెడ్ సంస్థ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ శ్రీ మను చౌదరి, ఆయిల్ ఫెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్, జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# స్పిరిట్ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడం సరైనదేనా





సందీప్ వంగా ఎందుకింతగా రియాక్ట్ అయ్యారు అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ స్టార్ డైరెక్టర్ అనిపించుకున్న సందీప్ రెడ్డి వంగా అనూహ్యంగా వార్తల్లోకి వచ్చాడు. నిజానికి స్పిరిట్ సినిమా నుంచి దీపికా తప్పుకుందనే వార్త ముందు వెలుగులోకి వచ్చింది. దానికి దీపికా పెట్టిన కొన్ని కండిషన్స్ కారణమని కూడా అన్నారు. దీపికా పెట్టిన కండిషన్స్ నచ్చకపోవడంతో ఆమెను ప్రాజెక్టు నుంచి తప్పోమని కోరారని, దాంతో ఆమె వెళ్లిపోయిందని బయటకు తెలిసింది. అంతేకాదు, అనిమల్ సినిమాలో సెకండ్ హీరోయిన్ లాంటి పాత్రలో బోల్డ్ క్యారెక్టర్‌లో నటించిన తృప్తి డిమ్రీ స్పిరిట్‌లో హీరోయిన్ అంటూ సందీప్ రెడ్డి ప్రకటించాడు.

అయితే అనూహ్యంగా ఈ వార్తలు వచ్చిన తర్వాత బాలీవుడ్‌లో స్పిరిట్ ఒక ఏ రేటెడ్ సినిమా అని, ఎక్కువగా బోల్డ్ సీన్స్, లిప్ లాక్‌లు ఉండడంతోనే దీపికా నటించలేనని బయటకు వచ్చిందని బాలీవుడ్ మీడియా పోర్టల్స్‌లో ప్రచారం మొదలైంది. దీంతో ఈ విషయం మీద ఫైర్ అవుతూ సందీప్ రెడ్డి ట్వీట్ చేశాడు. సినిమా కథ చెప్పి మిమ్మల్ని సినిమాలోకి ఆహ్వానించినప్పుడే ఒక సైన్ చేయని నాన్ డిస్‌క్లోజర్ అగ్రిమెంట్‌లోకి మీరు అడుగుపెట్టినట్లే, కానీ మీరు ఒక యంగ్ యాక్టర్‌ని నాశనం చేయాలనే ఉద్దేశంతో ఆ సినిమా కథ బయటికి చెప్తూన్నారని తెలిసింది. అక్కడే మీ క్యారెక్టర్ ఏంటో బయటపడుతుంది. ఇంకా ఈ ఫేక్ ఫెమినిజం ముసుగుతో ఏం చేయాలనుకుంటు న్నారు? సరే, ఈసారి కథ మొత్తం చెప్పండి, నాకు ఏమీ ఫరక్ పడదు అంటూ ఆయన రాసుకొచ్చాడు. అయితే నిజానికి దీపికా పడుకోనే గతంలో ఎప్పుడూ వివాదాల జోలికి వెళ్లలేదు. తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న సందీప్ రెడ్డి వంగా ఇమేజ్ మరికొంత డామేజ్ అయ్యే అవకాశం ఉంటుంది.



# ముగ్గురు హీరోల భైరవం

## తెలుగు నేటివిటీకి తగ్గట్లుగా మార్పు

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఇలా ముగ్గురు హీరోల కలిసి ఓ సినిమా చేస్తున్నారంటే ఖచ్చితంగా సినిమాపై ఆసక్తి ఏర్పడుతుంది. పైగా ఈ ముగ్గురూ సినిమాలకి కొంత విరామం ఇచ్చారు. అలాంటి ముగ్గురు హీరోలు కలిసికట్టుగా 'భైరవం'తో ప్రేక్షకులు ముందుకు రావడం విశేషం. పైగా ఇది తమిళ 'గరుడన్' రిమేక్. తమిళ్ లో ఈ కథ మంచి విజయాన్నే అందుకుంది. కథ: గజపతివర్మ (మంచు మనోజ్), వరద (నారా రోహిత్) ఇద్దరూ మంచి మిత్రులు. వీరిద్దరి నమ్మిన బంటు – శ్రీను (బెల్లంకొండ సాయి శ్రీనివాస్). ఆ ఊర్లో వారాహీ అమ్మవారి గుడికి చెందిన భూముల మీద దేవాదాయ శాఖ మంత్రి (శరత్ లోహిత) కన్ను పడుతుంది. ఈ కుట్ర ప్రాణ స్నేహితులైన గజపతి, వరద, శ్రీను మధ్య ఎలాంటి విభేదాలని తీసుకొస్తుంది? ఎలాంటి పంతానికి కారణం అవుతుంది? గజపతి భార్య నీలిమ (ఆనంది), వరద భార్య పూర్ణిమ (దివ్యా పిళ్ళై), శ్రీను ప్రేమించిన అమ్మాయి వెన్నెల (అదితి శంకర్) ఈ కథలో ఎలాంటి పాత్రలు పోషించారు? అనేది మిగిలిన స్టోరీ.ఒరిజినల్ గా వెట్రిమారన్ తయారుచేస్తున్న కథ ఇది. ఆయన కథల్లో డెప్త్ వుంటుంది. కథ పరంగా చూసుకుంటే గరుడన్ బలమైనదే. గరుడన్ సినిమా చూసిన జనాలు కూడా కథ బావుంది కానీ స్క్రీన్ ప్లే లో కొత్తదనం లేదనే విమర్శ చేశారు. దర్శకుడు విజయ్ కనకమేడల ఈ కథని తెలుగులో ఆడియన్స్ అభిరుచికి తగ్గుట్టుగా మలచడానికి తనవంతు ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో ఓ మాస్ కమర్షియల్ సినిమాని తీర్చిదిద్దడంలో కొంతమేరకు సక్సెస్ అయ్యాడు. చైల్డ్ వుడ్ ఎపిసోడ్ తో కథ మొదలౌతుంది. అయితే అది కాస్త నీరసంగానే సాగుతుంది. ముగ్గురు హీరోల పాత్రలు ఎస్టాబ్లైస్ చేసిన తర్వాత కథలో జోష్ వస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు ఓ ముఫ్పై నిముషాలు ఆడియన్స్ కథలో ఎంగేజ్ చేసే విధంగా యాక్షన్ ని డిజైన్ చేశాడు దర్శకుడు. మిత్రులు శత్రువులుగా మారడం, ఇంట్రవెల్ బ్యాంగ్ తీర్చిదిద్దిన తీరు, గుడి నేపథ్యంలో సాగిన యాక్షన్ సీక్వెన్స్, శ్రీను క్యారెక్టర్ పూనకం... ఇవన్నీ ఆకట్టు–కునేలా తీర్చిదిద్దారు. అయితే సెకండ్ హాఫ్ డ్రామాని పండిరచడంలో తడబడిరది. కథలోని ఆత్మని పట్టు–కోకుండా యాక్షన్ మోడ్‌లోకి నడిపేశారు. కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఫోర్స్ ఫుల్ గా అనిపిస్తాయి. గరుడన్ సమస్య కొత్తదనం లేని స్క్రీన్ ప్లే. తెలుగులోనూ అదే మైనస్ గా కనిపించింది. ఒక దశలో కథ ఊహకు అందిపోతుంది. అయితే మాస్ కమర్షియల్ సినిమాలని ఇష్టపడే ఆడియన్స్ కావాల్సిన కంటెంట్ అయితే ఇందులో వుంది. సినిమా డీసెంట్ గా వుంది. శ్రీచరణ్ బీజీఎం బావుంది. యాక్షన్ సీన్స్ ని ఎలివేట్ చేసింది. పాటలు రిజిస్టర్ కాలేదు. హరి కెమరా వర్క్ సినిమాకి మంచి ఫీల్ ని తీసుకొచ్చింది. గుడి సెట్ రియల్ గా వుంది. ఎడిటర్ ఇంకాస్త పదునుగా వుండాల్సింది. సినిమా బిగినింగ్, సెకండ్ హాఫ్ లో కొన్ని సీన్స్ ఇంకాస్త షార్ప్ గా చెప్పాల్సింది. కొన్ని డైలాగులు పేలాయి. దర్శకుడు విజయ్ మాస్ కి నచ్చే ఎంట్టంల్గ□నర్ ని ఇవ్వగలిగాడు.

# తప్పుచేస్తే.. క్షమాపణ కోరేవాడిని

స్టార్ యాక్టర్ కమల్ హాసన్ ఇటీవల తన కొత్త సినిమా థగ్ లైఫ్ ప్రమోషన్ కార్యక్రమంలో కన్నడ భాష గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. కన్నడ భాష తమిళం నుంచి పుట్టిందని ఆయన వ్యాఖ్యానించడంపై కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశం కర్ణాటకలో రాజకీయ రంగు పులుముకుంది. కమల్ హాసన్ సినిమాను రాష్ట్రంలో బ్యాన్ చేస్తామని రాజకీయ పార్టీలు హెచ్చరించాయి. అయితే, తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పడానికి కమల్ హాసన్ నిరాకరించారు. తన వ్యాఖ్యలు తప్పు అని భావిస్తేనే క్షమాపణలు చెప్పేవాడిని సమర్థించుకున్నారు. 'నాకు గతంలో బెదిరింపులు వచ్చాయి. కానీ ప్రేమ ఎప్పుడూ గెలుస్తుంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ పట్ల నాకు ఉన్న ప్రేమ నిజం. ఒక ఎజెండా ఉన్నవారు మాత్రమే వేరే విధంగా అనుమానిస్తారని ఆయన అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, తాను చట్టాన్ని, న్యాయాన్ని నమ్ముతానని చెప్పారు. మరికొన్ని రోజుల్లో డీఎంకే మద్దతుతో రాజ్యసభలో అడుగుపెట్టనున్న కమల్ హాసన్ ఈ వ్యాఖ్యలతో దుమారాన్ని రేపారు. భాషను అమితంగా ప్రేమించే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోఇది పెద్ద వివాదంగా మారింది. కన్నడ రక్షణ వేదిక అతడిపై కేసు నమోదు చేసింది. కర్ణాటకలో సినిమా బిజినెస్ కావాలి, అయినా కూడా కన్నడను అవమానిస్తారా..? అని కన్నడ ప్రజలు మండిపడుతున్నారు.





# బాలకృష్ణకు ఎన్టీఆర్ అవార్డు...

## అదృష్టంగా భావిస్తున్నానన్న బాలయ్య

ఎన్టీఆర్ జాతీయ అవార్డును నందమూరి బాలకృష్ణకు ప్రకటించారు. ఈ అవార్డుపై బాలకృష్ణ స్పందించారు. ఎన్టీఆర్ అవార్డు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. 'ఓవైపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇంకో వైపు ఎన్టీఆర్ నట ప్రస్థానానికి 75 ఏళ్లు పూర్తయిన అమృత ఘడియాలు ఉన్నాయి. ఇలాంటి అద్భుతమైన సమయంలో 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు' నాకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆ దేవుడి వరంగా, నాన్నగారి ఆశీస్సులుగా అనుకుంటు–న్నాను. ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. సీఎం రేవంత్ రెడ్డి గారికి, జ్యూరీకి ధన్యవాదాలు. ప్రపంచ నలమూలలా ఉన్న తెలుగు ప్రజలు నన్ను దీవించడం వల్లే నాకు ఈ అవార్డు వచ్చిందని అనుకుంటు–న్నాను. మీ ప్రేమ, అనురాగం నా మీద ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటు–న్నాను' అని బాలకృష్ణ ఎమోషనల్ గా స్పందించారు.



# ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం

- బడుగుల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ లక్ష్యం
- అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని, బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు మంత్రి సురేఖకు వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ప్రతి సమస్య వింటూ వాటికి పరిష్కారం చూపుతూ మంత్రి సురేఖ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల్లా ముందుకు సాగుతున్నామన్నారు.



## స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులకు శంకుస్థాపన..

బల్దియా పరిధి 19 వ డివిజన్ లోని వివేకానంద కాలనిలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులకు శుక్రవారం రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కార్పొరేటర్లు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# దేశవ్యాప్త ఐక్య ఉద్యమాలు

- మహాసభలకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు
- ఎంసీపీఐ పొలిట్ బ్యూరో సభ్యులు లింగంపల్లి శ్రీనివాసరెడ్డి

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ పట్టణంలో ఇటీవల జరిపిన ఎంసీపీఐ మొదటి రాష్ట్ర మహాసభలను విజయవంతంగా జరుపుకునేందుకు సహకరించిన వారందరికీ ఎంసీపీఐ పొలిట్ బ్యూరో సభ్యులు లింగంపల్లి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం వెంకటరామ జంక్షన్ లోని ఎంసీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు మహాసభలకు, రైతు ర్యాలీకి, రైతు బహిరంగ సభకు వర్షం ఆటంకం సృష్టించినప్పటికీ భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు అధికారులకు ఆర్థికంగా సహకరించి వర్తక, వాణిజ్య, పారిశ్రామిక అధిపతులకు, శ్రేయోభిలాషులకు కార్యక్రమాలకు హాజరైన యావత్ ప్రజానీకానికి మా కార్యక్రమాలు బయట ప్రపంచానికి తెలియజేసిన మీడియా మిత్రులకు ఈ సందర్భంగా ఎంసీపిఐ పార్టీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నదని వెల్లడించారు. ఇక మీదట రాష్ట్రంలోనూ దేశంలోనూ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తున్న సందర్భంలో ప్రజల పక్షాన మేము కొనసాగించే కార్యక్రమాలకు మీ సహాయ సహకారాలు ఇప్పుడు అందించిన విధంగానే ఎల్లవేళలా అందించాలని కోరారు. దేశంలో కార్పొరేట్ సంస్థల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాద యుద్ధ సంస్కృతికి వ్యతిరేకంగా విప్లవ లక్షలతో ఎంసీపీఐ పార్టీ అసంఘటిత కార్మిక వర్గ నాయకత్వం ముందు పోతున్నది వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సింగతీ సాంబయ్య, మోర్తాల చందర్ రావు, పానుగంటి నరసయ్య, మాదం తిరుపతి, జిల్లా నాయకులు బాషిపాక రమేష్, బిట్ల సమ్మయ్య, రాములు పాల్గొన్నారు.




# రౌడీషీటర్ అరెస్ట్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌గా ఉన్న పానుగంటి సురేష్ (30) మద్యం, జల్సాలకు బానిసై దొంగతనానికి పాల్పడ్డాడు. మే 18న తన స్నేహితుడు మెరుగు సంతోష్ కుమార్ మెడ నుంచి సుమారు 17 గ్రాముల బంగారు చైన్‌ను దొంగలించాడు. అనంతరం ఈ చైన్ ను తన మిత్రుడు గొర్రె కార్తీక్ అలియాస్ మోజేష్ (26) సహకారంతో అమ్మేందుకు ప్రయత్నించారు. పిన్నవారి వీధిలో అమ్మబోతుండగా, మట్టెవాడ పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరి వద్ద నుంచి మొత్తం 16.490 గ్రాముల బంగారాన్ని పోలీసులు రికవరీ చేశారు. నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. ఈ కేసులో చురుగ్గా వ్యవహరించిన కానిస్టేబుల్ విజయ్‌కాంత్, రాజేందర్, హోంగార్డు నాగేశ్వరరావును మట్టెవాడ ఇన్స్పెక్టర్ ప్రశంసించారు.

# ఫీజు భారం ఆలోచన విరమించుకోవాలి

- పీడీఎస్ యూ రాష్ట్ర కమిటీ డిమాండ్
- ఉన్నత విద్యా మండలి కార్యాలయం ఎదుట నిరసన
- చైర్మన్ బాలకృష్ణ రెడ్డికి వినతి




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాల ఒత్తిడితో తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజ్ రెగ్యులేటింగ్ కమిటీ(టీఏఎఫ్ఆర్ సీ) ఫీజులు అధిక మొత్తంలో పెంచే ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ డిమాండ్ చేశారు. పీడీఎస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. టెక్నికల్ విద్యార్థులపై ఫీజుల భారాన్ని పెంచే ఆలోచనలు విరమించుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంపాటి పృథ్వీ, ఎస్. అనిల్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు కళాశాలలో ప్రవేశాల అవుతున్న సందర్భంలో పేద విద్యార్థుల వద్ద అధిక మొత్తంలో డొనేషన్స్ వసూలు చేస్తూ ముందస్తుగా డిపాజిట్ చేసిన విద్యార్థులకు మాత్రమే కళాశాలలో అవకాశం కల్పిస్తున్నారని ఆరోపించారు. దీంతో పేద విద్యార్థులు డొనేషన్స్ ఇవ్వలేక టెక్నికల్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల నుంచి లక్షల్లో ఫీజు డిమాండ్ చేసే ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ఇంజినీరింగ్ కళాశాలలో టీచింగ్, నాన్ టీచింగ్ లేమితో సౌకర్యాలు లేకుండా నడుస్తున్న కళాశాల అనుమతులు రద్దు చేయాలని, ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థుల వద్ద ఫీజులు డిమాండ్ చేయడం దుర్మార్గమని వారు అన్నారు. ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యాలు మూడేళ్లకి ఒకసారి ఫీజు పెంపు విషయంలో కానీ కళాశాలలో కొత్త కోర్సులు, సీట్ల పెంపు విషయంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలని వారు కోరారు. ఇష్టారాజ్యంగా ఫీజుల పెంపును కొనసాగిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కర్క గణేష్, వెంకటేష్, రాష్ట్ర నాయకులు నాగరాజు, అంగిడి కుమార్, అశూర్, హరీష్, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా నాయకులు నవీన్, సాయి ప్రశాంత్, అనిల్, పవన్, చెన్నకేశవులు, అభిరామ్, రామ్ రెడ్డి శ్రీనివాస్, రత్న శేఖర్, అశ్విని, ఝూన్సీ, క్లారా తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com